మొదటికూర్పు 1000 ప్రతులు. 1915
రెండవ ,, 2000 ,, 1923

'చంద్రికా' ముద్రణాలయమున ముద్రితము, చెన్నపురి. 1923.

సంగతి.

శివభక్తులారా! చదువరులారా!!

ప్రస్తుతము మనముండునది కలియుగంబని అందరకుం గోచరమైన విషయమే గనుక దానియొక్క వివరంబును వేరుగా విశదపరచ నావశ్యకం బుండనేరదని విన్నవించెదను. నీతిధర్మవిహీనతయే గదా కలియుగం బనబడును. అట్టి యీకలియుగ ప్రవర్తనల కాసృష్టికర్తయగు సర్వేశ్వరుండు సహింపఁ జాలక పూర్వయుగంబులందు భక్తపరాధీనుండై స్వేచ్ఛగా నరలోకంబునందు సంచరింపురీతి నిప్పుడీయధర్మ ప్రవర్తనల మధ్యంబున నిలువఁజాలనివాఁడై, సర్వాంతర్యామియు సృష్టిపరిపాలకుండగుటవలన యెచ్చోట లేశమాత్రంబు ధర్మప్రవర్తనలున్నవో ఆయాచోటను మాత్రమే సంచరింపుచు సృష్టి పరిపాలనంబు జేయుచున్నాఁడనుటకు సందేహమేమున్నది.

కోటానకోట్ల జననసమూహంబుతో నిండియున్న యీ భూగోళ మధ్యంబున నీతిధర్మంబుల విడనాడక ప్రవర్తించు బుద్ధిమంతులు నూటికి ఒకరైనా వుండకపోరుగదా "ఒకవంతు ధర్మంబు రెండువంతు లధర్మంబు నశింపఁజేయు" నన్నసామెత ప్రకారం బీకలియుగమం దట్టిధర్మప్రవర్తకు లక్కడక్కడుండుటవలన స్వయంభువైన పరాత్పరుం డాదేవుడు తనయొక్క జ్యోతిరూపంబును యేయేస్వరూపంబులచే పెక్కుభంగులన్నేర్పరచి పూజింపఁజేయ బడుచున్నాఁడో ఆయాదైవ స్వరూపంబులవల్ల నీకలియుగజనంబులకు దైవచిన్నె లప్పుడప్పుడు ధర్మప్రవర్తకులగు పుణ్యాత్ములకు ప్రాప్తింపుచున్న వనుట కందరంగీకరించెదరని కూడ నమ్మెదను.

అట్టి ఆదిమధ్యాంతంబులు లేనిపరంజ్యోతియగు స్వయం
భువుయొక్క స్వరూపంబు లిన్నిరూపంబులుగా విభాగింపంజేసి
ముఖ్యస్వరూపంబు శివుడై నందున పరమదయారసమున్ను కరు
ణాకటాక్ష వీక్షణమున్ను, భక్తవత్సలతయున్ను, వహించినవా
డై, మృత్యుంజయుఁడై నిరావతారుండై, కైలాసంబున వజ్ర
వైడూర్య, నీలగోమేధిక పుష్యరాగ మరకత మాణిక్యంబు
లతో నలంకరింపంబడిన సింహాసనాసీనుండై, ధర్మపరిపాలనా
ర్థంబునంజేసి వేంచేసియున్న యామహాదేవుని, నిత్యానుపూ
జాభిలాషుండనై నిజహస్తంబులతో లింగస్థాపితంబునుంజేసి
పూజాదినైవేద్యంబులం జేయచిత్తమంగీకరింపక సుమారుపది
హేనుసంవత్సరంబుల ప్రాయంబు నుండియు, పరమదయాకరుం
డగు యాపరమేశ్వరుండు కరుణాకటాక్షవీక్షణుండై తనయొక్క
పాదద్వయంబులం బూజించు భాగ్యం బెన్నడు సంప్రాప్తింప
జేయనున్నాడో యని మానసపూజమాత్రంబు జేయుచుకాల
వ్యాపనంబుంజేయుచుండ నాపూర్వపుణ్య వశంబున సర్వేశ్వ
రుండు ముల్లోకమాతయు ఆదిశక్తియు నగు పార్వతీసహితుండై
1913 సం॥ జూన్ నెల 8-వ తేది ఆదివారంరాత్రి 12 గంటల
ప్పుడు నిద్రావస్థలో ఉభయులును స్వప్నమందు ప్రత్యక్షులై
నిజదర్శనంబిచ్చి చెయ్యిపట్టుమని యానతిచ్చినవారై గారీకుంక
మలేపితంబులగు రెండులింగ మూర్తులను కుడిహస్తంబునం

శ్రీరస్తు.

శ్రీసాంబశివాయనమః.

శివస్తోత్రామృతము

శతసీసపద్యములు.

ఉ. దేవమహానుభావ జగదీశ్వర యీశ్వర నీదుకరుణచే
సాహసమొందిదానుడను జేసితి నీశతకంబు నీకు సం
ప్రీతికరంబుగాను గౌరీపతిమన్నన జేసి తప్పులన్
గాచికటాక్షముంచి కరుణాకర బ్రోవవె కోర్కెదీర్పవే.

సీసపద్యములు.

శ్రీభక్తవరదాయ దారిద్ర్యదహనాయ, పార్వతీనాథాయ తేనమస్తు, కరుణాకటాక్షాయ కరుణాసముద్రాయ, కారుణ్యగుణధామ తేనమస్తు, కైలాసవాసాయ ఫణిరాజభూషాయ, పశుపతీనాథాయ తేనమస్తు, దీనార్తరక్షాయ దీనమందారాయ, బహురోగవైద్యాయ తేనమస్తు, భానుకోటిప్రకాశాయ తేనమస్తు, దేవదేవేంద్రవందిత తేనమస్తు, నీలకంఠాయమహనీయ తేనమస్తు, శివశివాశంభులింగాయ తేనమస్తు. 1

శ్రీమన్మహానాథ నాథవిశ్వేశ్వర, పాహిమాం పాహిమాం పార్వతీశ, దేవమహాదేవ దేవేంద్రనందన, పాహిమాంపాహిమాం పార్వతీశ, దీనార్తరక్షక దయశాలిసర్వేశ, పాహిమాంపాహిమాం పార్వతీశ, కైలాసపురవాస కరుణాకటాక్షణ, పాహిమాం పాహిమాం పార్వతీశ, పాపనాశన

పాహిమాంఽపార్వతీశ, భక్తవత్సలపాహిమాంఽపార్వతీశ,పన్నగాధిపపాహిమాం ఽ పార్వతీశ, పరమదయానిధే పాహిమాం ఽ పార్వతీశ. 2

శివశివాయనినామ ఽ ముచ్చరించితెచాలు, సర్వపాపంబుల ఽ బారదోలు, హరహరాయనినిన్ను ఽ నాడిగొల్చినజాలు, సర్వాపదలనెల్ల ఽ ద్రుంచివేయు, పరమాత్మయనినిన్నుఽబ్రస్తుతించినజాలు, సర్వదుఃఖంబుల ఽ దొలగదోలు, శశిధరాయనినిన్ను ఽ శరణుజొచ్చినజాలు, శనిగ్రహంబులనెల్ల ఽ శాంతిజేయు, పాపసంఘంబులెల్లను ఽ బారదోలు, కంటికినిరెప్పబోలున ఽ బ్రోచునెప్పుడు, పరమసుఖమైనపదవిని ఽ ప్రాప్తిజేయు, నట్టి ఘనమైననామంబు ఽ దొరుకుటెట్లు. 3

దయశాలిదైవమా ఽ దయజూడమనినిన్ను, మ్రొక్కవేడనివానిఽజన్మమేల, అతిభక్తితోనిన్ను ఽ ననుదినంబునుపూజ, సేయనిఁజేతులుం ఽ డంగనేల, అతిరయంబుగనీదు ఽ కథలాలకించని, కర్ణద్వయములుండి ఽ నేమిఫలము, ముదముతోనీనామఽపరమామృతంబును, గోరిభజించని ఽ జిహ్వయేల, పరమపావనుడని ఽ నిన్నుదెలియలేక, అంధకారాంధమగ్నులై ఽ మమతనొంది, మాయసంసారమునబడి ఽ మరుపుజెంది, ఘోరనరకంబునంబడి ఽ బొర్లనేల. 4

అతిఘోరమైనట్టి ఽ తపమాచరించుట, నీపాదములపూజ ఽ ప్రాప్తికొరకె, ఉపవాసములుచేసి ఽ వ్రతములుసల్పుట, నీపాదములపూజ ఽ ప్రాప్తికొరకె, ఘోరాటవులయందు ఽ గోరినిక్క వేచుట, నీపాదములపూజఽప్రాప్తికొరకె, దేశాటనముజేసిఽనిన్నుధ్యానించుట, నీపాదములపూజ ఽ ప్రాప్తికొరకె, దేవదేవేశనాపూర్వ ఽ పుణ్యముచను, నిన్నుపూజించు భాగ్యంబు ఽ

ప్రాప్తమయ్యె, తడవులేకింకశీఘ్రిమె ఽ కరుణజూడు, కాచిర
క్షించుకరుణాల ఽ వాలవేగ. 5

శంభోమహాదేవ ఽ దీనార్తరక్షక, రక్షింపవేనన్ను ఽ నీల
కంఠ, మున్నుమార్కండేయ ఽ మునినిగాపాడుట, కలియుగం
బుననరుల్ ఽ గానరెవరు, దశకంఠుడలనాడుఽనీపూజఁజేయంగ,
కరుణించికలిమిచ్చు ఽ బెరుగరెవరు, నీభక్తుడైనట్టి ఽ ఘనుడు
బాణాసురున, కభయమిచ్చుటమరియు ఽ గానరెవరు, దీనరక్ష
కనన్ను ఽ నీవాదరించి, కరుణగలవాడవై నన్ను ఽ గాచినపుడు,
సర్వమునుసత్యమంచును ఽ యవనిలోన, కీర్తిప్రఖ్యాతిజెందునుఽ
ప్రబలముగను. 6

యెవ్విధంబుననన్ను ఽ కరుణింపనున్నావె, నీమాయతె
లుసుకో ఽ నెవరివశము, యేకచిత్తుండనై ఽ నతిభక్తితోనిన్ను,
గొల్వమార్కండేయ ఽ మునినిగాను, పలువిధంబులనిన్ను ఽ
ప్రార్థించివేడంగ,పంక్తికంఠుడగానుఽపరమపురుష, బహుభంగు
లనునిన్నుఽపూజించిప్రార్థింప, బాణాసురుడగాను ఽ భక్తవరద,
దాసదాసుండదరిజేర్చు దీనపోష, దేవదేవేంద్రసన్నుత ఽ సా
ర్వభౌమ, ఽ పార్వతీనాధనాధయో ఽ పాపహరణ, హరహరా
వాసుకీనాధ ఽ వారిజాక్ష. 7

పాపాత్ముడనినన్ను ఽ పరికించిజూడవు, గతియెవరునీకన్నఽ
గౌరినాధ, కలుషాత్ముడనినన్ను ఽ కన్నెత్తిజూడవు, గతియెవరు
నీకన్న ఽ గౌరినాధ, దుష్టచిత్తుండని ఽ దరిజేర్చుకోవింక, గతియె
వరునీకన్న ఽ గౌరినాధ, కోపచిత్తుండని ఽ కరుణింపకున్నావు,
గతియెవరునీకన్న ఽ గౌరినాధ, సతతమునునిన్నునమ్మితి ఽ గౌరి
నాధ, కరుణతోఁగాచిరక్షింపుఽగౌరినాధ, శరణుజొచ్చితినీకింకఽ
గౌరినాధ, దాసుడనుదోషమెన్నకు ఽ గౌరినాధ. 8

నిన్నెనమ్మితినీశ ఽ మన్నించుజగదీశ, పార్వతీహృదయేశ ఽ
భవవినాశ, అపరాధినై యున్న ఽ క్షమియించిరక్షించు, కారు
ణ్యమూర్తివై ఽ గావుమీశ, నామనవిచెల్లించి ఽ నామొరాలిం
చేటి, నధికుండవంచు నిన్నమ్మితీశ, బహుధృఢంబుగనిన్ను ఽ
నమ్మిభక్తగణంబు, నెమ్మదినున్నారు ఽ నీలకంఠ, కన్నతండ్రివి
నీవంచు ఽ నమ్మినాను, కఠినచిత్తుండవై నన్ను ఽ గావకున్న, గతి
యు లేదింకనీకన్న ఽ వెతకిజూడ, దీనరక్షకరక్షింపదిక్కు నీవె. 9

పాలను ముచ్చినన్ ఽ నీళ్లనన ముంచిన, నంతకు భారం
బు ఽ నీదిగాదె, పతితపావనుడవై ఽ పుట్టించినందుకు, పోషించు
భారంబు ఽ నీదిగాదె, అతియాశతో నిన్ను ఽ నాశ్రయించిన
వారి, రక్షించుభారంబు ఽ నీదిగాదె, శరణాగతుండైన ఽ శరణా
ర్థినను గాచి, గాపాడుభారంబు ఽ నీదిగాదె, నింతబాధ్యతగలవా
డవైననీవు, మాటలాడకమానంబు ఽ దాల్చనౌనె, మహిలో
నీమహిమ మహిమంబు ఽ జెందుటెట్లు, భక్తవత్సలబిరుదెట్లు ఽ
గల్గునీశ. 10

శివశివా నన్నింక ఽ చేరదీకున్నావు, యేపాపమోగాని ఽ
యెరుగనైతి, దాతదైవంబంచు ఽ ధ్యానించితిని నిన్ను, నరమర
జేయక ఽ నాదరింపు, కరుణాకటాక్షవీ ఽ క్షణుడంచు నమ్మితి,
కరుణించువేవేగ ఽ వేదవేద్య, నీభక్తుడై నిన్ను ఽ నిత్యంబుగొ
ల్చితి, గావవేనను వేగ ఽ గానలోల, లోకపరిపాలనముజేయు ఽ
కర్తనీవు, సృష్టిజనకుండనీవు నీకేమసాధ్య, మున్నదిముల్లోకర
మునను దేవ, దాసుడనునన్నుదరిజేర్పు ఽ దైవరాయ. 11

శరణంచునీమరుగుజొచ్చి వేడితినీశ, కరుణించినను వేగ ఽ
గావుమీశ, యింతగామొరబెట్ట ఽ వినియూరకుండుట, న్యాయం
బుగాదయా ఽ నీలకంఠ, సరగునదయజూచు ఽ దయశాలివని

నిన్ను, శరణుజొచ్చితినయ్యా / సరసిజాక్ష, మోక్షమిఁ బ్రప
వంచు / మదినమ్మియున్నాను, మోక్షమార్గంబింక / జూపు
మీశ, నిన్నునమ్మినభక్తుల / కెన్నిటికిని, నాశమనునది లేదంచు /
నాశజెంది, పాదపద్మంబుగట్టిగా / బట్టినాను, భక్తుడనునన్ను
బ్రోవవే / భక్తవరద. 12

నీదాసుడిట్లింత / ఘోషింపుచుండంగ, చూడగానీకది /
సంభ్రమేమొ, దరిలేనివాడనై / దరిజేర్పుమనినీతో, మొరబెట్టు
చుండగా / సంభ్రమేమొ, అతిదుఃఖమునబడి / నాందోళమును
జెందు, చుండంగచూడగా / సంభ్రమేమొ, నిన్ను నమ్మియు
మదిని / నన్యులసేవింప, చూడగా నీకది / సంభ్రమేమొ, దుఃఖ
సముద్రంబునందుంచ / సంభ్రమేమో, హల్లకల్లోలమును జెంద /
సంభ్రమేమొ, దీనుడనునన్ను దరిజేర్పకుండుట / సంభ్రమేమొ,
గాచిగాపాడకుండుట / సంభ్రమేమొ. 13

అనుదినం బుదరంబు / బోషించుటేగొప్ప, ఘనమా
యెగానాకు / గౌరినాథ, యీఘోరసంసార / తాపత్రయ
ములందు, బడిబొర్లనాయెగా / గౌరినాథ, దీనుండనై నేను /
ధనికులఁ గొనియాడ, గతియాయెగానాకు / గౌరినాథ, నీతి
లేనిపాపముల్ / మతిలేక జేయుచు, క్షితినుండనాయెగా / గౌరి
నాథ, నిన్నుపూజించుఫలమేది / పశుపతీశ, నమ్మినందుకునయ
మేది / నీలకంఠ, శరణుజొచ్చినజయమేది / సరసిజాక్ష, నింతకఠి
నంబునీకున్న / కీర్తికలదా. 14

భక్తవరదుండంచు / వేదశాస్త్రంబులు, బల్కంగవినిమదిఁ /
మోదమలరె, కరుణాకటాక్ష వీక్షణుడంచు బల్కంగ, వేడ్క
తోనినుగొల్వ / గోరికలరె. దాసపోషకుడంచు / బహుభంగుల
నుబల్క, బలిమినీపాదంబు / బట్టనాయె, దీనదయాళుండ / వని

బల్కవినిచాల, నమ్మినీమరుగున ఁ నిల్వనాయె, నిన్నుమదినమ్మియుం
డిన ఁ భక్తులకును, కొరత లేదంచు శాస్త్రముల్ ఁ బల్కుచుండ, నన్ను
బ్రోవంగ శక్తుఁడౌ ఁ గావటంచు, నాశనే నెట్లువిడతునో ఁ నీలకంఠ. 15

ఐశ్వర్యసంద ఁ లొసగంగ నీకు యా, రావణుండే పాటి ఁ
రాజ్యమిచ్చె, బహువరంబులనివ్వ ఁ బాణాసుడే పాటి, బహుమతి
నీకిచ్చె ఁ భక్తవరద, మున్ను మార్కండేయ ఁ మునికి మోక్షం
బివ్వ, ముదమొందినీకెన్ని ఁ ముడుపులిచ్చె, హాలాహలము మ్రిం
గ ఁ బ్రార్థించి సురలంత, లంచమేమాత్రంబు ఁ నిచ్చినారొ,
వీరలందరుకోరిన ఁ కోర్కె లొసగి, శరణుజొచ్చిననాపైని ఁ కరు
ణలేక, మరచిమాట్లాడకుండుట ఁ మంచిదగునె, పక్షపాతంబు
గాదయా ఁ పరమపురుష. 16

కైలాస వాసనన్ ఁ కాచిరక్షింపంగ, నేమసాధ్యమొ
నీకు ఁ నెరుగనైతి, దీనులరక్షించు ఁ దయశాలిదైవంబు, నీవని
నమ్మితి ఁ నీలకంఠ, వసుధలో నీకీర్తి ఁ వడిగనున్నదటంచు, వాం
ఛతో నినుమ్రొక్కి ఁ వేడుకొంటి, యెంత వేడినగాని ఁ సుంతైన
దయరాదు, నింతకఠినంబేల ఁ లోకనాథ, నీకుమించినదైవంబు ఁ
లేడటంచు, పదిలముగనీదు పాదంబు ఁ బట్టినాను, పట్టువిడపిం
పనీకది ఁ పాడిగాదు, కాచిరక్షించినఁ కీర్తి ఁ సాంబమూర్తి. 17

కాయమాత్మయునీకు ఁ నర్పితంబులు జేసి, నిత్యంబునీ
పూజ ఁ జేయుచుంటి, సర్వవ్యాపకములు ఁ సరిజేసినీనామ, సంకీ
ర్తనం బెపుడు ఁ జేయుచుంటి, సంప్రీతితో నీదు ఁ కథలాలకిం
చుచు, సంతోషవారధి ఁ దేలుచుంటి, సర్వాత్మకుండవు ఁ సర్వ
రక్షకుడంచు, శరణాగతుండనై ఁ గొల్చుచుంటి, నీకుమించిన
దైవంబు ఁ లేడటంచు, నమ్మిగొల్చితినిజముగా ఁ నమ్ము మీశ,

జాగుసేయక దయజూడు ఽ దైవరాయ, అరమ రిం కేలనా ర్తునిఽ
నాదరింపు. 18

కైలాసవాసనన్ ఽ కరుణించిరక్షింప, వెంచేసియున్నాడ ఽ
వంచునమ్మి, నాకోర్కెలనుదీర్చి ఽ నన్ను బ్రోతువటంచు, మదిని
న్ననమ్మితి ఽ నిక్కముగను, మున్ను భక్తులబోచు ఽ మాటి
బ్రోతువటంచు, తాత్పర్యమునుగల్గె ఽ మనములోన, మోక్ష
మార్గంబింక ఽ నరచేతిదనిచాల, మోదంబునుంటినే ఽ మునివ
రేణ్య, నింతవరకును నీకింక ఽ కరుణరాదు, కాచి రక్షించుకా
ర్పణ్య ఽ మేమిలేదు, కఠినచిత్తుండవై దాస ఽ దాసునిట్లు, కష్ట
పెట్టంగఫలమేమి ఽ పార్వతీశ. 19

ఏరీతినిన్నమ్మి ఽ నెంత వేడినగాని, మొరవిని మోమైన ఽ
జూపవైతి, మోక్షమార్గంబింక ఽ బొడజూవ బ్రార్థింప, మొగ
మెత్తినావంక ఽ జూడవైతి, కోర్కెల నీడేర్పు ఽ మనినిన్ను కొని
యాడ, కన్నెత్తినొకసారి ఽ జూడవైతి, దాసుండనన్నింకఽదరి
జేర్ప దయనెంచ, మనివేడ మొరనాల ఽ కింపవైతి, భక్తితో
నీదునామంబు ఽ నుచ్చరించు, మంత్రమునసర్వపాపముల్ ఽ బా
పివేగ, పరమపదవినిబొందంగ ఽ జేతువంచు, బల్కుశాస్త్రంబు
లన్నట్లు ఽ నమ్మవచ్చు. 20

సృష్టినిర్మాణంబు ఽ యేవానిచేగల్గె, యమ్మహాత్ముండవు ఽ
నీవుగావె ఆదిమధ్యాంతంబు ఽ లేనట్టిప్రభువైన, పార్వతీనాథుం
డఽవీవుగావె, సప్తమహోదధుల్ ఽ సమకూర్చిసృష్టించె, మాహా
నుభావుండ ఽ వీవుగావె, జీవకోటులనెల్ల ఽ నేకరీతిగ బ్రోచి, గా
పాడుఘనుడవు ఽ నీవుగావె, నట్టిమహనీయుడంచునే ఽ నాశజెం
ది,దాసుడైతినిదయజూడు ఽ దాసవరద, నరమరిం కేలనన్ను బ్రోవఽ
నీలకంఠ, కోర్కెనీడేర్చుచలమేల ఽ చర్మచేల. 21

ఆనందభరితులై ఽ నతిభక్తితోఁ బూజ, నెవ్వాని జేతురీ ఽ
జగతిలోన, సంసారతాపత్ర ఽ యములన్ని వర్జించి, నెవ్వాని భ
జయింతు ఽ రెల్ల ఋషులు, దుఃఖాపదలకోర్వ ఽ జాలంగ లేకను,
నెవ్వానినుతియింతు ఽ రవనిజనులు, సురనాథుడసురుల ఽ శ్రము
కోర్వగాలేక, నెవ్వాని ప్రార్థించి ఽ వేడుకొనెను, నట్టిమహాను
భావుండ ఽ వీవు దేవ, ఆపదోద్ధారకుండంచు ఽ కీర్తిగలిగి, నన్ను
మాత్రంబుగాపాడ ఽ వశముగాదె, యింతనిర్దయనీకుండు ఽ
టుచితమిూశ. 22

అతిఘోరపాపముల్ ఽ మతిలేక జేసితి, క్షమియించిమ
న్నించు ఽ సాంబమూర్తి, కారుణ్యమూర్తివై ఽ కరుణించవ
లెనంటె, లక్ష్యమేమదినీకు ఽ నిశ్చయముగ, బహువృథంబుగ
నిన్ను ఽ నమ్మినదాసుల, భద్రంబుగాబ్రోతు ఽ వంచువింటి, పతి
తపావనబిరుదు ఽ బట్టినాడవటంచు, బ్రహ్మాండమునకీర్తి ఽ ప్రబ
లియుండి, నన్నురక్షించుటదినీకు ఽ కష్టతరమ, తనయుడనునన్ను
గాచుట ఽ గౌరవంబు, దీనుడనునన్నుదరిజేర్చు ఽ ధర్మమగును,
పుడమిలోకీర్తి పెంపొంద ఽ గల్గునీశ. 23

యేమయానీబోలు ఽ నన్యాయదైవంబు, నెందునేజూ
డలే ఽ దిందిరేశ, పలువిధంబులనేను ఽ పరితపించినగాని, పలుక
వుపంతమా ఽ పార్వతీశ, అనుదినంబుననిన్ను ఽ నెంతగొల్చిన
గాని, కరణసుంతైన నా ఽ యెడల లేదు, మొరలిడిమొరలిడి ఽ
మొండికెత్తితి గాని, కంఠంబులోకాయ ఽ గాచెతండ్రి, నింతద
యమాలియుండిన ఽ నెవ్వరింక, దాసజనములునమ్మరీ ఽ ధరణి
లోన, యిలనునీకీర్తి చెడునుమిూ ఽ జెప్పకేల, నిందపాలౌదువిం
కను ఽ నిర్మలాత్మ. 24

దేవదేవేశ్వర ఽ దేవేంద్రవందిత, ఆపదోద్ధారక ఽ ఆది

పురుష, దాసపోషకయీశ ఽ దాసునకింకైన, నేమికావలెనం
చు ఽ నడుగవైతి, అడిగినమాత్రాన ఽ యేమిఆపదనీకు, నోటిము
త్యంబులు ఽ రాలునేమొ, దాసుడనాపైని ఽ దయగల్గినొకసారి,
దర్శనంబివ్వనీ ఽ కేమిభయము, కరుణగలవాడవని మునుల్ ఽ
గొల్చిరెటులో, మహిలోనీకీర్తిమహిమను ఽ జెందునెటులో, కోరి
నేనీదుదాసుడ ఽ నైనఫలము, బొందినవెనుకని ఽ న్నమ్మవచ్చు.

దాతదైవంబంటి ఽ దరిజేర్చుకొమ్మంటి, దాసుండనంటి
నే ఽ దాసవరద, అతిదుష్కృతంబుల ఽ నెన్నొ జేసితినంటి, మ
న్నించమంటినే ఽ మన్ననమున,సరగునకృపజూచి ఽ గాపాడమం
టిని, పరమపావనుడంటి ఽ పార్వతీశ, దీనుండనై నిన్ను ఽ నమ్మి
వేడితినంటి, కరుణాకటాక్షంబు ఽ నుంచమంటి, దిక్కు లేదంటి
నీదరి ఽ జేరితంటి, అభయమిమ్మంటినరమరి ఽ శాయకంటి, శరణుశ
రణంటిసరగున ఽ బ్రోవుమంటి, పరమపదవినిదయ జేయ ఽ మంటినీశ.

బహువిధపాపంబు ఽ లెన్ని జేసితె నేమి, నీనామభజనచే ఽ
భస్మమగును, తెలిసితెలియక జేయు ఽ దోషాదిదోషముల్, నీనా
మభజనచే ఽ భస్మమగును, ఆడితప్పినతప్పు ఽ లెన్నియున్ననునే
మి, నీనామభజనచే ఽ భస్మమగును,నిరతంబునతిథుల ఽ దూషిం
చుదోషంబు, నీనామభజనచే ఽ భస్మమగును, నట్టిబలమైననా
మంబు ఽ బట్టినాను,పాపభయమేమినాకింక ఽ దలచిచూడ, నిత
రలక్ష్యంబునాకేల ఽ నీలకంఠ, నిన్నుబహునమ్మిదృఢముగా ఽ ను
న్నవాడ. 27

జగదీశనీవునా ఽ జనకుండవంచునే, ననుసరించితినీకు ఽ
ననుదినంబు, పరమదయాకరీ ఽ పార్వతమ్మయెనాకు, పాలించుత
ల్లియా ఽ పరమసాధ్వి, విద్యాధురీణుండు ఽ వివిధశాస్త్రజ్ఞుండు,
విఘ్నేశ్వరుడెనాకు ఽ పరమగురువు, నీభక్తులందరు ఽ నాకుభ్రా

తలుభువిని, వివరించిజెప్పంగ । నింకయేల, యిష్టదైవంబుమీ
రుగా । నెంచినాను, తల్లిదండ్రులుమీరంచు । దలచినాను, ద
యతోదరిజేస్తురనిమిమ్ము । నమ్మినాను, తడవులేకింక తనయు
నిగ । బ్రోవుతండ్రి. 28

ఆశపాశములన్ని । వర్జించినిరతంబు, నిన్నునేమదినమ్మి ।
యున్నవాడ, సర్వంబునకునీవు । సర్వాత్మకుడవంచు, సర్వదాని
నుమది । దలచినాడ,ఆపదోద్ధారకుం । డనినిన్నుబహునమ్మి, శర
ణంచునీమరుగు । జొచ్చినాడ, పలువిధపాపముల్ । పరిహరించె
దవంచు, పలుమారునిన్నుప్రా । ర్థించినాడ, పాపసంహారమును
జేయు । పార్వతీశ, దాసునిదుఃఖంబుదీర్పవే । దురితదూర,కరుణ
గలవాడవై కోర్కె । దీర్చిపిసవ, పరమపదవినిదయచేయు । పర
మపురుష. 29

సర్వాత్మకాయంచు । సర్వదానీనామ, పానంబుజేసిన ।
పరమసుఖము, అతిదీక్షతోనిన్ను । నేకచిత్తంబున, ధ్యానించివే
డిన । దినమెదినము, నీపాదపద్మంబు । సేవించినంజాలు, జీవనో
ద్ధారంబు । జీవులకును, చందనతాంబూల । పుష్పంబులతోని
న్ను, పూజించుభాగ్యమే । భాగ్యమనగ,నిత్యమునునీకునభిషే
కమాచరించి, నియముతోనీదుపాదద్వ । యంబులకును, మొ
క్కిపూజించుపుణ్యాత్మ । లకునునిలను, మోక్షమరచేతి దనను
సం । శయముగలదె. 30

నిఖిలలోకాధార । నీనామమంత్రంబు, నరులకునంతో
ష । భాసురంబు,పరమదయానిధే । పతితపావననీదు, నామంబు
నరులకు । రుచికరంబు, అఖిలలోకేశ్వర । ఆపదోద్ధారక,నీనామ
మేసర్వ । మంగళంబు, కరుణాకటాక్షవీ । క్షణనీదునామంబు,
కైలాసపదవికి । కారణంబు, అట్టినీనామమంత్రా । మృతంబు

మదిని, పదిలముగనిల్పిపానంబు ఽ జేయునట్టి, జనులజన్మంబుపావనం ఽ బగుటకేంక, సందియములేదుసర్వేశ ఽ సారసాక్షు. 31

సంసారతాపత్రి ఽ యములందుజిక్కినే, జన్మరాహిత్యంబు ఽ జేయనైతి, ఆశపాశంబుల ఽ వలనుజిక్కితిగాని, నీనామమాధుర్య ఽ మెరుగనైతి, జ్ఞానహీనుండనై ఽ గతిగానగాలేక, నిత్యంబునిన్నుధ్యా ఽ నించనైతి, పొట్టకోసరముకై ఽ పరులగొల్చితిగాని, నీపాదములపూజ ఽ జేయనైతి, అంధకారాంధమగ్నుండ ఽ నగుటవలన, నీదుమహిమోన్నతంబుల ఽ గుర్తులేక, చెలగితినసుపంత ఽ ముంచకేంక, తప్పులన్నియుమన్నించిబ్రోవుమీశ.

యెవ్విధంబుననిన్ను ఽ నమ్మివేడినగాని, భక్తుండననుబ్రోవ ఽ వైతివీశ, దాసునియెడలింత ఽ దయమాలియుండేది, ధర్మమానీకది ఽ ధర్మమీశ, అధికుండవీవని ఽ నెరనమ్మినినుగొల్వ, నాదరించవదేమి ఽ న్యాయమీశ, పలువిధంబులనిన్ను ఽ ప్రార్థించివేడంగ, పాలించవిదియేటి ఽ పంతమీశ, మున్నునిన్నమ్మదాసులు ఽ నెమ్మనమున, పరమపదవినిబొందినీ ఽ పాదములకు,పూజజేయుచుసంతోష ఽ భరితులగుచు, నున్నవారలు నామొరా ఽ లింపవేమి. 33

శరణంచునీపాద ఽ ములబట్టివేడిన, కరుణించవింకేమి ఽ సేతునీశ,తొల్లిభక్తులబ్రోచి ఽ నన్నుబ్రోవకయున్న, నపకీర్తిబొందేవు ఽ వసుధలోన, దాసదాసునియెడల ఽ సుంతైనదయరాదు, యేమిఆశ్చర్యంబొ ఽ నెరుగనైతి, యింతగామొరబెట్ట ఽ మొరనాలకింపవు, న్యాయమానీకది ఽ నాగభూష, కరుణగలవాడవనుమాట ఽ కల్లయేమొ, భక్తవరదుండవనుటొట్టి ఽ భ్రాంతియేమొ, కరుణకార్పణ్యములులేని ఽ కర్తవేమొ, భక్తజనుడననుబ్రోవ ఽ భారమేమొ. 34

యెన్నివిధములనీతో ॥ విన్నవించినగాని, విన్నపమాలించ ॥ వేమిదేవ, దయశాలిదైవంబు ॥ దావుదొరకినదంచు, ధైర్యంబుతోనున్న ॥ వాడదేవ, భక్తులపాలిటి ॥ భక్తచింతామణి, వంచునిన్నాశించి ॥ యుంటిదేవ, శరణాగతత్రాణ ॥ బిరుదాంకితుడవంచు, బహునమ్మినినుగొల్చి ॥ నాడదేవ, యింతమూర్ఖంబునీకది ॥ వలదువలదు, పంతముంచిననీకేమి ॥ పౌరుషంబు, పుత్రుడనునన్నుపాలించు ॥ పార్వతీశ, ఖేదమొందుకుతండ్రికి ॥ బిడ్డలందు. 35

యేమయాపరమేశ ॥ యేమియీపంతంబు, పలకరింపవదేమి ॥ పరమపురుష, మోక్షమడిగెదనంచు ॥ మోమైనజూపవు, పరితపించినగాని ॥ పలుకవేమి, అయిశ్వర్యసంపద ॥ లిమ్మందునటంచు, చెవులుమూసుకయున్న ॥ వాడవేమొ, శరణాగతుండవై ॥ శరణుజొచ్చెదనంచు, సమయంబొసంగవు ॥ సారసాక్ష, భక్తులనుబోషివనీకంత ॥ భయమదేమి, దీనుడనునన్నుదరిజేర్ప ॥ దుఃఖమేమి, గొప్పదైవంబునీవని ॥ గొల్చినాను, నిన్నుదప్పితెదిక్కింక ॥ లేదుదేవ. 36

తాళితినిందాక ॥ తాళలేనిటమీద, తరుణమెద్దియొనాకు ॥ తలచిచెప్పు, అధికుడవీవని ॥ నాశజెందిననన్ను, కరుణింతువెన్నడో ॥ తెలియజెప్పు, దాసవరదుడవంచు ॥ దగిలియుండిననన్ను, దయజూతువెన్నడో ॥ నెరుగజెప్పు, కారుణ్యవారాసి ॥ వంచునిన్నమ్మిన, కారుణ్యమెన్నడో ॥ వినగజెప్పు, దాసుడనునన్నుదయనెంచి ॥ దరినిజేర్పు, దీనజనుడనువేగనీ ॥ దిక్కుజేర్పు, కనికరించియుకరుణతో ॥ గాచిబోషివు, మోక్షమార్గంబునికజూపు ॥ మునివరేణ్య. 37

ఏకారణంబున ॥ నిర్దయుండైతివో, దాసునకొక్కింత ॥

దెలియజెప్పు, కరుణరహితుండవై ఽ కరుణించకుండంగ, నేమి
కారణంబో ఽ దెలియజెప్పు,భక్తవత్సలుడవై ఽ భక్తునింకనుబ్రో
వ, నాటంకమేమదో ఽ దెలియజెప్పు, దీనార్తకుండవై ఽ దీనుని
దరిజేర్ప, నేమిసందేహంబో ఽ దెలియజెప్పు, తప్పులన్నియుమ
న్నించి ఽ దయవలంచి, తనయుడనునన్ను వేవేగ ఽ నాదరింపు,ప
రమపావననీమాయ ఽ దెలుసుకొనగ, నలవికాదింకనాయాది ఽ
శేషుకైన. 38

ఏమయా శ్రీసాంబ ఽ శివనీకునాపైని, అనుమానమెట్లది ఽ
గల్గినదియొ, పాపంబునావెంట ఽ లేశమైనను లేదు,నీపూజప్రాప్తి
చే ఽ పారిపోయె, నీదయారసముచే ఽ నే జేయుదురితంబు, లన్ని
యుదూరమై ఽ దొలగిపోయె, దయశాలివై ననీ ఽ దయచేత నే జే
యు, దోషంబులెల్లను ఽ దాగిపోయె, దుఃఖపెట్టంగనింకది ఽ
దోషమాను, కరుణలేకున్ననీ క ద ఽ న్యాయమాను, గౌరవము
లేదునన్నుగా ఽ పాడకున్న, గాచిరక్షింపకున్నను ఽ కీర్తిలేదు.39

కరుణించినను వేగ ఽ గాచిరక్షింపవే, కైలాసవాసనిక ఽ
వేడుకొందు, అతిదుఃఖమునుబొంది ఽ నొందోళమును జెంది,యు
న్నాడదేవనే ఽ నిజముగాను, బాల్యమప్పటినుండి ఽ నిన్నుగొల్చి
తిగాని, నన్యదైవం బెరుగ ఽ నీలకంఠ, నాపాలిదైవంబు ఽ నీవని
నెరనమ్మి, యున్నాడ సత్యంబు ఽ సత్యముగను, నన్నుకరుణించి
కాపాడ ఽ వలయునంటె, లేశమాత్రంబునీకది ఽ దలచిచూడ,భక్త
వత్సలబిరుదుచే ఽ బట్టినావు,నన్నుకృపజూడనీకేమి ఽ కఠినమిాశ.

నందివాహననిన్ను ఽ నెంతవేడినగాని,రక్షింపవిదియేమి ఽ
రాజసంబు, పార్వతీపతినన్ను ఽ పాలింపకున్నావు, పంతగించితి
వేమొ ఽ పరమపురుష, కరుణసాగరుడవై ఽ కాఠిన్యమెందుకు
కాపాడనీకన్న ఽ కర్తలెవరు, నిర్మలాత్ముండవై ఽ నిర్మోహమెట్ల

దుకు, దీనార్తకుడవంచు ॥ దీక్షగలదు, కనికరముగల్గికరుణించు ॥ గౌరినాథ, దేవదేవుండవీవయా ॥ దైవరాయ, దిక్కు లేదింకనీకన్న ॥ ధరణిలోన, దాససంరక్షణార్థుండ ॥ వీవెగాక. 41

దేవయేమదినన్ను ॥ దరిజేర్పకున్నావు, యెంతపాపినో గాని ॥ యెరుగనైతి, దానునియెడలింత ॥ దయమాలియున్నావు, యెంతపాపినోగాని ॥ యెరుగనైతి, కరుణాసాగరుడవై ॥ కరుణించకున్నావు, యెంతపాపినోగాని ॥ యెరుగనైతి, పతితపావనుడవై ॥ పంతగించున్నావు, యెంతపాపినోగాని ॥ యెరుగనైతి, భక్తపరిపాలకుండవు ॥ నీవుదేవ, నీదుపాదంబుపూజించు ॥ వాడనేను, పాపినైతేమినీపూజ ॥ పుణ్యమునను, పాపసంఘంబులెల్లను ॥ బాయలేదె. 42

శరణాగతత్రాణ ॥ బిరుదుబట్టితివంచు, శరణుజొచ్చితినయ్య ॥ కరుణజూడ, అఖిలాండకోటిబ్ర ॥ హ్మాండనాయకుడంచు, బహుఆశతో భక్తు ॥ డైతినీశ, దీనదయాళుండు ॥ దారిద్ర్యదహనుండ, వంచునీదానుండ ॥ నైతినీశ, దీనార్తరక్షకుం ॥ డనినిన్నుగోరియాడ, దీనుడై నీదరి ॥ జేరితీశ, దయతోదరిజేర్పుదైవంబు ॥ నీవెగాక, పెంచిపోషించుదాతవు ॥ నీవెగాక, కోర్కెనెరవేర్పకర్తవు ॥ నీవెగాక, యెందుబోదుదయానిధే దిక్కునీవె.

పాపవిధ్వంసుండు ॥ పార్వతీనాథుండు, దిక్కునాకుండంగ ॥ తక్కువేమి, దేవదేవేశుండు ॥ దేవేంద్రవినుతుండు, దిక్కునాకుండంగ ॥ తక్కువేమి, కైలాసవాసుండు ॥ కరుణాకటాక్షుండు, దిక్కునాకుండంగ ॥ తక్కువేమి, త్రినేత్రములవాడు ॥ త్రిపురసంహారుండు, దిక్కునాకుండంగ ॥ తక్కువేమి, దాసవరదుండునుండగా ॥ తక్కువేమి, పతితపావనుడుండంగ ॥ తక్కువేమి,

దేవదేవేశుడుండంగ ॥ తక్కువేమి, దిగులుబొందంగనాకింక ॥ తక్కువేమి. 44

దీనదయాళుండు ॥ దేవుండవందురు, దరిజేర్పవింకేమి ॥ దాసుండనన్ను, భక్తవత్సలబిరుదు ॥ బట్టినావందురు,భక్తునినింకైన ॥ బ్రోవవేమి, పరమపావనుడను ॥ పరమేశుడందురు, పట్టినినింకచే ॥ పట్టవేమి, దీనులగాపాడు ॥ దీనార్థివందురు, దీనుండననుదయ ॥ జూడవేమి, కరుణాసాగరనికన్నైన కరుణజూడు, కాచిరక్షించువేగమె ॥ కనికరించి, విడువలేనింకనీపాద ॥ పంకజములు, నన్నురక్షించుటదినీకు ॥ నవసరంబు. 45

అఖిలలోకేశ్వర ॥ అఖిలాండనాయక,విన్నపమాలించు॥ వేదవేద్య, నీతనయుండనీ ॥ కింతపరాకేల, మొరనాలకింపవే ॥ మింతవరకు, నీకన్నదిక్కునా ॥ కెవరింక లేదంచు, నీపాలబడితినే॥ నిర్మలాత్మ, నీకన్నదైవంబు ॥ వేరెలేడంచును, నమ్మివేడితినిన్ను॥ నీరజాక్ష, నీదునామంబుమదినమ్మి ॥ దాసుడైతి, తామసంబేల తనయుని ॥ బ్రోవుమింక,తడవుశాయంగనీకది ॥ తగదువినుము, యింతకాఠిన్యముండుట ॥ కీర్తిగాదు. 46

పిలచినపలుకవు ॥ కన్నెత్తిజూడవు, నేజేయుపాపంబు ॥ ఫలమదేమొ, దానునిదరిజేర్ప ॥ వలెనంచుదలచవు, నేజేయు పాపంబు ॥ ఫలమదేమొ, దయశాలిదైవమై ॥ దయమాలియున్నావు, నేజేయుపాపంబు ॥ ఫలమదేమొ, పరిపూర్ణకారుణ్యమూర్తివై బ్రోవవు, నేజేయుపాపంబు ॥ ఫలమదేమొ, యెంతపాపంబునేజేసి ॥ యుండితేమి, శివశివాపాహివాయంచు మ్రొక్కినాను, నిత్యమునునీదుపాదంబు ॥ బట్టినాను, పాపభయమేమినాకింక ॥ పరమపురుష. 47

గ్రహచారమునహీన ॥ దశనొందువారికి, నీనామమే

త్రంబు ॥ రక్షకంబు, ఆపదలంబడి ॥ అణగియున్నవారికి, నీనామ
మంత్రంబు ॥ రక్షకంబు, చెడుగ్రహంబులపీడ ॥ చేయుండువారికి,
నీనామమంత్రంబు ॥ రక్షకంబు, శత్రుభయంబుచే ॥ శ్రమనొం
దువారికి, నీనామమంత్రంబు ॥ రక్షకంబు,చింతచేగుందువారికి॥
రక్షకంబు, చెడుగుచేగుందువారికి ॥ రక్షకంబు, సర్వసర్వాపద
లకెల్ల ॥ రక్షకంబు, నీదునామంబుమహికెల్ల ॥ రక్షకంబు. 48

కైలాసపతినన్ను ॥ కరుణించువేవేగ, కరుణాకటాక్షవీక్ష
ణుండవగుచు, కారుణ్యమూర్తివై ॥ కాపాడిరక్షించు, దీనా
ర్తకులరక్ష ॥ కుండవగుచు,దుష్కర్మదోషంబు ॥ లందుండిననను
వేగ, దొలగించుదాక్షిణ్య ॥ మూర్తివగుచు, దయశాలివైన
న్ను ॥ దయజూచివేగంబె, దరిజేర్చుదీనపో ॥ షకుడవగుచు,
దాసజనుడనుదయయుంచు॥దైవరాయ, దీనజనుడనుదరిజేర్చు॥
దీనపోష, శరణుజొచ్చినశరణాగ ॥ తుండనేను, భక్తుడనునన్ను
బ్రోచవే ॥ భక్తవరద. 49

పరమాత్మనీపాద ॥ పంకేరుహధ్యాన,మెల్లప్పుడాత్మలో॥
నుండనిమ్ము, సర్వేశనీనామ ॥ సంకీర్తనంబెపుడు, పఠియింపపరి
పూర్ణ ॥ ప్రాప్తినిమ్ము, పరమదయానిధే ॥ పతితపావనయంచు,
బల్కంగజిహ్వకు ॥ భాగ్యమిమ్ము, అఖిలాండకోటిబ్ర ॥ హ్మాండ
నాయకయంచు, సర్వదాబల్కుచి ॥ త్తంబునిమ్ము, నిన్నుపూ
పుసమయంబు ॥ నందునాదు, చిత్తమునుచంచలంబొంద ॥
గుండగాను, జేయుజగదీశదానుని ॥ దయదలంచి, నేనుకోరినవర
మీదే ॥ నీలకంఠ. 50

నాగకంఖణాయ ॥ నాగేంద్రహారాయ, నీకుమొక్కెద
నయ్య ॥ నీలకంఠ, సిరజటాధారాయ ॥ శ్రీగౌరినాధాయ, నీకు
మొక్కెదనయ్య ॥ నీలకంఠ, హాలాహలాహార ॥ యహిరాజ

కేయూర, నీకు మ్రొక్కెదనయ్య – నీలకంఠ, కైలాసవాసాయ –
కరుణాకటాక్షాయ, నీకు మ్రొక్కెదనయ్య – నీలకంఠ, సరగున నను
బ్రోవవింకేల – నీలకంఠ, కరుణతో కోర్కె నెరవేర్పు – నీలకంఠ,
దాసదాసానుదాసుండ – నీలకంఠ, దాసపరిపాలకుడ నీవు – నీలకంఠ.

ప్రాణవాయువులన్ని – బంధించి నెవ్వాని, నుతియింపు
చుందురు – సురలు మునులు, చిత్తశుద్ధియు జేసి – మానులై యె
వ్వాని, కలకాలమును గొల్చు – చుందురెలమి, సంసార తాప
త్ర – యములన్ని వర్జించి, యెవ్వాని బ్రార్థింతు – రెల్ల ఋషులు,
చిరకాలమును నిద్ర – హారంబులను మాని, యెవ్వాని ధ్యానింతు –
రెల్ల జనులు, అట్టి పరమాత్మ నిన్ని మి – త్రంబుగాదె, దేవదే
వేశ నిన్ని మి – త్రంబుగాదె, లోకనాయక నిన్ని మి – త్రంబుగాదె,
సర్వలోకేశ నిని. మి – త్రంబుగాదె. 52

దాసవత్సల నన్ను – దరిజేర్పవింకను, ధర్మమా దయామా
లి – యుండ నీకు, భక్తుని కృపజూడ – జాగు సేయుక నీకు, సంతో
షమోాలేక – సంభ్రముదిరెయొ, ఆశ్రయించిన నన్ను – నాదరింప
కయున్న, న్యాయమా కీర్తికి – హానిగాద, యీ మాయ సంసార –
మున సర్వకాలంబు, శ్రమనొందించు టే – జానతనము, నిన్ను
బహు నమ్మియున్నన – న్నాదరింపు, దాసుడను నన్ను దయజూ
డు – దైవరాయ, నీకు మించిన దైవంబు – నాకు లేడు, నన్ను ర
క్షించినకీర్తి – సాంబమూర్తి. 53

యెవ్విధంబున నీతో – విన్నవించిన గాని, విన్నపాలి
ప – వైతివకట, గొప్ప దైవము నాడు – దిక్కునున్నాడంచు
ర్యంబుతో నున్న – వాడదేవ, పరమాత్మ నీపాద – సంకే
ధ్యాన, మెల్లప్పుడాత్మ లో కల్పితీశ, బహు గాధలను ద్రు
పూర్ణదయయుంచి, దాసుని దరిజేర్పు – ధర్మమోచి, మోక్షమి

మ్మింక మూర్ఖంబు కే వలదువలదు, పార్వతీనాధ నే జేయు కే పాప ములను, బాపి వేగంబుననుబ్రోవు కే భక్తవరద, దోషములు లేని దాసులీ కే ధరణిగలరే. 54

సారెసారెకునిన్ను కే సన్నుతించినగాని, శరణార్థి ననుగావకే వై తితండ్రి, దిక్కునీవనినమ్మి కే నెంత వేడినగాని, దయనీకునుం తై న కే రాదుతండ్రి, నీకుతామసమున్న కే నీభక్త కోట్లకు, నిహ పరంబులుగల్గు కే టెట్లుతండ్రి, భక్తపరాధీను కే డని వేదశాస్త్ర ముల్, బల్కనుప్రబలంబు కే గాను తండ్రి, నిన్ను గొనియాడ బ్రహ్మాదు కేలకుతరంబె, లోకనాయక నామన కే వాలకించి, కోర్కె కడ తేర్చు కరుణాలకేవాల వేగ, దాసవత్సలదరిజేర్పకేదై వరాయ.

నీనామమంత్రంబు కే మూలంబు జేసియు, ముదముతో నినుమొక్కి కే వేడితీశ, అఖిలంబులకునీవు కే నాదిమూర్తివిగ నుక, నాదరింతువటంచు కే నాశబడితి, భక్తవరదుడవంచు కే బ హుచనమ్మి నీనామ, మంత్రపానము జేసి కే నాడవినుము, ఆదిమ ధ్యాంతంబు కే లేనాది దేవుండ, వనినిన్నుపలు మారుకే వేడుకొం టి, నిన్నుసామాన్యముగ గొల్చు కే మాత్రముననను, శాశ్వతం బై న పదవిని కే బొందినీదు, పాదపద్మంబు పూజింపు కే చుందుర నుచు, వేదశాస్త్రంబులు కే ఘోషల్కు కే వినమె దేవ. 56

శ్రీశై లవాసనీకే కేశరణుజొచ్చితి వేగ, రక్షించురక్షించు కే రక్షకుడవై, కై లాసపతి నాదు కే గోర్కెదీర్చియు వేగ, రక్షించు రక్షించు కే రక్షకుడవై, నా రెసారెకునిన్ను కే సన్నుతించితి వేగ, రక్షించురక్షించు కే రక్షకుడవై, నాదోషములనెల్ల కే మదినెంచ కప వేగ, రక్షించురక్షించు కే రక్షకుడవై, నన్నురక్షించు నా జాలి కే దై వమయ్య, కరుణగలవాడవై కోర్కె కే దీర్తువంచు, కోరిభజియించితినినన్ను కే భక్తవరద, మోముజూపియు నిం

కైన మోక్షమిమ్ము. 57

వేదశాస్త్రంబులు నీమహామహిమంబు, వివరంబుగావిని వేడుకలరె, నీనామపఠనయే నిహాపరంబులకెల్ల, సంతోషపూరిత ఫలమటంచు, పార్వతిపతినీవు పతితపావనుడంచు, పలుకు దురార్యులు పలువిధంబు, వడిగబ్రోచెటివాడ వంచు వేదంబులు, విస్తరింపుచునుండు వివిధగతుల, వినుచునీనామ మహిమోన్నతంబు లెల్ల, దాసుడైతిని దరిజేర్పు దాసవరద, తడవుసేయకనామొర నాలకించి, నాదుకోర్కెను నెరవేర్పు నిర్మలాత్మ.

లోకనాయకనీవు నామొరవినకున్న, వినువార లెవ్వరీ వసుధలోన, కరుణాకటాక్షునన్ కరుణించకున్నను, కాపాడుకర్తనా పాలిటెవరు, దయశాలివై నన్ను దరిజేర్పకున్నను, దయనెంచిదరిజేర్పు వారలెవరు, దాక్షిణ్యమూర్తివై దయజూడకున్నను, నీభక్తుడనునన్ను బ్రోచువారెవరు, దాసవత్సలదిక్కు నాకెవరులేరు, కనికరముగల్గికరుణించు వారులేరు, తల్లితండ్రియు దైవంబు నీవెగాక, దిక్కులేదింక దైవమా దాసునకును 59

శరణాగతత్రాణ బిరుదుదాల్చిన తండ్రి, శరణార్థినను విడిచి నేగెనెటులో, భక్తాగ్రగణ్యుండు భక్తిచింతామణి, భక్తుడనను విడచి నేగెనెటులో, పతితపావనుండు పరమదయానిధి, పట్టినిచ్చటవిడచి నేగెనెటులో, దేవదేవేశుండు దేవేంద్రవినుతుండు, తనయుండనను విడచి నేగెనెటులో, సతతమునునమ్ముదాసునం దాశలేక, దయయుదాక్షిణ్యమించుక యైనలేక కరుణకార్పణ్యములులేశ మైనలేక, దాసుపై నిర్దయునుగ నేగెనెటులో.

నీకన్నదైవంబు నాకులేరంచును, నమ్మినాననుమాట తెలుసునీకు, రక్షించువాడవు శిక్షించువాడవు, నీవంచు టద్ది

యువుఽ తెలుసునీకు, ఆపదోద్ధారకుం ఽ డనాధిరక్షకుం, డవునీవె
యంచును ఽ తెలుసునీకు,భక్తవత్సలుడని ఽ బిరుదుబట్టితివంచు,
బహిరంగముగనదియు ఽ తెలుసునీకు, భక్తగణముల కరుణిం
చ ఽ వలయునంచు, దీనజనులనుకాపాడ ఽ వలయునంచు, దాస
కోట్లను దరిజేర్పఽవలయునంచు, దిక్కునీకన్న లేదంచు ఽ తెలు
సునీకు. 61

నందివాహనమోక్ష ఽ మిచ్చినతరువాత, నెందైనజోవ
య్య ఽ నిందిరేశ, మొదట నామొవిని ఽ మోముజూపియువె
నుక, నెందైనబోవయ్యఽనిందిరేశ, నేగోరుకోర్కెను ఽ నెరవేర్చి
నటుపైని, నెందైనబోవయ్య ఽ నిందిరేశ,నాతప్పుమన్నించి ఽనా
మనవిచెల్లించి, నెందైనబోవయ్య ఽ నిందిరేశ, అంతవరదాక
నడుగుదాఽటంగనివ్వను,నిక్కముదినమ్మునామాటఽనిజముగాను,
తల్లితండ్రియుదైవంబ ఽ వయ్యనీవు, తగువులెందుకు తనయునిఽ
తోడతండ్రి. 62

నమ్మితినిందాక ఽ నమ్మలేనికమీద, సందేహమాయెనుఽ
సాంబమూర్తి, ఆపదల్ గడతేర్చి ఽ ఆదరింతువటంచు, ఆసించి
యుంటినేఽనార్తినగుచు, కరుణించికోర్కెనుఽకాజేతువంచునే,
కాంక్షించితిందాక ఽ వాంఛతోడ, దాసుడనాయందు ఽ దాక్షి
ణ్యమునుగల్గి, మోక్షముజూపియుమోక్షఽమిత్తువంచు,నిరతమును
నిన్నునమ్మిన ఽ లాభమేమి భక్తులైనిన్నుగొల్చిన ఽ భాగ్యమేమి,
[illegible]త్రతమునునీదుపాదార ఽ విందములకు, పూజచేసిన ఫలమేమిఽ
[illegible]ర్వతీశ. 63

దర్శనంబిచ్చినన్ను ఽ ధన్యునిజేయవే, దయశాలిసర్వేశ ఽ
[illegible]సపోమ, నిన్నునమ్మినవాడ ఽ నెవరుంచి నామీద, నీస్వరూ
పంబింక ఽ జూపుతండ్రి, సకలలోకాధార ఽ శృంగారమైన నీ,

మోముజూపుము దేవ ఽ దాను నకును, ముల్లోకులందరు ఽ ముద
ముతో పూజింపు, పాదపద్మమునాకు ఽ జూపుమీశ, పాపశే
షంబులెల్లను ఽ పారదోలి, జీవనోద్ధారమింకైన ఽ జేయుమధి
ప, మాయసంసారమును విడ ఽ నాడిసీదు, పాదమెల్లప్పుడును
బట్టు ఽ భాగ్యమిమ్ము. 64

కరుణించవలెనన్న ఽ నీకేమసాధ్యంబు, కరుణాకటాక్ష
వీక్షణుడవీవు,ఆదరించెదనన్న ఽ నీకదేమాత్రంబు. అఖిలంబున
కునాదిఽ మూర్తివీశ,దానునిఁకోర్కెను ఽ దయతో దీర్చెదనన్న,
స్వల్పమాత్రమునీకు ఽ సురవరేణ్య, మోక్షమిచ్చెదనంచు ఽ మ
నమునంగల్గిన, నిమిషమాత్రమునీకు ఽ నిక్కముగను,నీకసాధ్యం
బులోకమం ఽ దేమిగలదు, నీకుమించినదైవమిం ఽ కెవరుగలరు,
దాసజనములదయజూచు ఽ దాతలెవరు, దాసపరిపోషకుండవు ఽ
నీవెగాక. 65

కరుణాకరాయింత ఽ కఠినమెందుకునీకు,కాచిరక్షించేటిఽ
కీర్తిగల్గి, పరమదయానిధే ఽ పంతమెందుకునీకు, పతితపావనబిరు
దు ఽ బట్టియుండి, భక్తునిపాలింప ఽ భారమేమదినీకు, భక్తవత్స
లుడని ఽ బిరుదుగట్టి, దానునిపైనింక ఽ దయలేదదెందుకు, దా
సపోషణుడని ఽ దీక్షగల్గి, కాచికాపాడెకర్తవై ఽ కరుణలేక, దీన
జనునింకరక్షింప ఽ దయయు లేక, దాసు మొరవినకనికర మింఽ
చుకయు లేక, కఠినచిత్తుండవైనుండు ఽ టుచితమీశ. 66

భక్తమందారనిఁ ఽ బహునమ్మియున్నాను, బాల్యము
ప్పటినుండి ఽ భక్తుడగుచు,శరణుజొచ్చినవాని ఽ చేరదీకున్నన
యెన్నిబిరుదులున్న ఽ నేమిఫలము, అనుదినంబునునిన్ను ఽ నక్ష
గొల్చిననన్ను,కరుణించకున్నను ఽ నేమిఘనము, కరుణార్థివంచు
నిఁ ఽ గోరివేడిననన్ను, కాపాడకున్నను ఽ నేమికీర్తి, తెలిసిపో

యెను దేవనీ కి నారమంత, నాఏహాంశంబు లేశంబు కి లేదటంచు, వే రెవివరింపనింకేల కి విశదమూయె, సర్వమునుగోచరంబాయెకి సాంబమూర్తి 67

యేమియూపరమేశ నేజేయుతప్పేమి, పుత్రునిమీాద నా కి పౌరుషంబు, యింతగానిను గూర్చి కి వేదనపడుచుండ, కరుణించవిదియేటి కి గౌరవంబు, మున్ను భక్తులకెల్ల కి మోక్షమిచ్చి యునన్ను, రక్షింపవిదియేమి కి రాజసంబు, కోర్కెదీర్పుమటంచు కి కోరినిక భజియింప, కోర్కెదీర్పవదేమి కి కారణంబు, భక్తవత్సలుఁబిరుదుకు కి భంగమొచ్చు, వసుధలోకీర్తిచెడునుమీా కి వాస్తవముగ, దాసజనములునమ్మరే కి మైనగాని, కీర్తిచెడిపోయి నపకీర్తి కి గల్గునీశ. 68

దేవమహాదేవ కి దయశాలిసర్వేశ, దయజూడ విం కేలకి దాసుండనన్ను, కరుణకార్పణ్యంబు కిగలవాడవనిచాల, వేట్కతో నిను వేఁడు కి కొంటినీశ, అభయప్రదాయకుండని నిన్నుబహు నమ్మి, నాశ్రించియుంటినే కి నార్తినగుచు, భక్తపరాధీనుఁడని వేదశాస్త్రముల్, బల్కంగవిని వేఁడు కి కొంటినీశ, యింతగానమ్మి నినుగొల్చు కిదాసుపైని, పంతముంచుట పనిగాదు కిపార్వతీశ, పట్టిపై పౌరుషంబది కి పాడిగాదు, యింకనుబ్రోవకున్న కి న్యాయంబుగాదు. 69

మున్నుమార్కండేయ కి మునినిగాచినరీతి, నన్నేలగాలేవు కి నీలకంఠ, నీభక్తుడైనట్టి కి బాణాసురునిబ్రోచు, మాట్కనన్నేల కి బ్రోవరాదు, దశముఖంబులవాని కి దయజూచిరక్షిం, దాక్షిణ్యమేలనా కి పైనిలేదు, మున్నుదాసులకెల్ల కి కరుణించురీతిని, నన్నేలకరుణించ కి రాదు దేవ, అతులితంబైననీదయా కి రసమునాపై, రాకనుండుటకది యేమి కి కారణంబు, నేను

మాత్రంబునినునమ్మి । యుండలేవ, నతిపాతంబు తగునయా । పార్వతీశ. 70

అధికుండవీవున । న్నాదరింతు వటంచు, నిందలాడితి నిన్ను । నిర్మలాత్మ, మరుపుజెందకనన్ను । మరుగు జేర్చునటంచు, నిందలాడితినిన్ను । నిర్మలాత్మ, దాసవరదుండవు । దయజూతువం చునే, నిందలాడితినిన్ను । నిర్మలాత్మ, దయశాలివై నన్ను । దరి జేర్తువంచునే, నిందలాడితినిన్ను । నిర్మలాత్మ, మున్నునీభక్త గణముల । కెల్లరకును, భూరికారుణ్యమూర్తివై । బ్రోచురీతి, నిందచేనైన నన్నును । బ్రోతువంచు, నాశజెందియు నిందిస్తి । నిర్మలాత్మ. 71

హాలాహాలాహార । హుంకారమున నేను, సంకోచమిం చుక । లేకనిన్ను, నిందలాడితినంచు । నాగ్రహింపకనాదు, మనవాలకింపుము । శాంతమతిని, దుడుకుతనంబున । దిట్టిబోసితి నంచు, మదినెంచకను మొనట । మనవివినుము, దీనార్తరక్షకుం । డని నిన్ను దెలియక, దూషించితను దోష । మెన్ననేల, దేవు డవునీవెదిక్కుగల । వాడవంచు, నమ్ముదాసులకోర్కెల । కరుణతోడ, దీర్పకుండుట దేవుని । ధర్మమేమొ, మదినియోచించు నీయెడ । మంచిదేమొ. 72

పార్వతీనాథనిక । పాహిమాంయన్నను, పుత్రుని పా లింప । వైతివకట, కరుణాసాగరయీశ । కరుణాబ్ధిసర్వేశ, కావమ న్నను కావ । వైతివకట, శశిధరాయని నిన్ను । శరణుజొచ్చియు వేడు, కొన్నను రక్షింప । వైతివకట, కరుణాకటాక్ష వీక్ష యంచుకొనియాడ, కరుణించినను గావ । వైతివకట, యింతగ యనీకేల । నిజముగాను, జగతినాథుండవీవయా । జగములకి ను, భక్తకోట్లను బ్రోచేటి । ప్రభుడవీవు, దీనజనులను దయ

జూచు దైవమీవు. 73

హేపరమేశ్వర హే ఆర్తరక్షక, రక్షింపుమనినీదు చర
ణములకు, సాష్టాంగదండప్రణామంబులంజేసి, మొక్కి వేడి
ననసుర సురులజూచి, పరిపూర్ణకారుణ్య మూర్తివై వారల,
విన్నపమాలించి వేగమునను,చని వేగక్షీరాబ్ధి యందుజన్మిం
చిన, గరళమంతయునొక్క ఘుడియలోన, శంక లేకను కం
ఠార్గతంబుజేసి, లోకములనుద్ధరింపవే నీలకంఠ, నీదుమహి
మంబుగుర్తెరుగ నెవరివశము, నిన్నుబొగడంగ తరమయా
బ్రహ్మకైన. 74

చిత్తచంచలమొంది నిందలాడితె నేమి, బ్రహ్మాండ
భాండోధరుండవీవు, మదినొచ్చినిన్నన్ని మాటలాడితె నేమి,
పరమాత్ముడవునీవు పరమపురుష, నిష్ఠురోక్తంబుల నెన్నియా
డితె నేమి, నిఖిలేశుడవునీవు నీలకంఠ, పలుమారునీతోను సం
తగించితె నేమి, పతితపావనుడవు పార్వతీశ, తనయుడాడిన
నిష్ఠురం బులకుతండ్రి, తప్పులెన్నుచు పంతంబు బట్టతగునె,
దోషమెన్నకదయజూడు దాపవరద, పుత్రుడనునన్ను పాలిం
చు పార్వతీశ. 75

నీదాసుపై దయ దాక్షిణ్యమునుగల్గి, కరుణింతువెన్న
డో నీకెతెలును, ఈఘోరసంసార మాయలోపలనుండి,
నెడబాపుటెన్నడో నీకెతెలును, దాసుడనాపైని దయగల్గి
కృపనెంచి, దరిజేర్తువెన్నడో నీకెతెలును, ఘోరపాపాత్ముండ
[illegible] పంతగించక, పాలింతువెన్నడో నీకెతెలును, నీదుదయ
[illegible]ట్టుయుండిన నుండనిమ్ము, నిన్నుమదిచాల నమ్మినే నున్న
[illegible]డ, నీళ్లముంచిన పాల నన్ ముంచుటకును, నీదుచిత్తం
[illegible]నాభాగ్య మదియుగాదె. 76

సర్వభూతాత్మక ॥ సర్వేశ్వరా నీదు, సద్గుణంబులసన్ను ॥ తింపవశమె, గౌరీపతీనిన్ను ॥ గొనియాడగానాది, శేషునికైన ॥ తరమెతంఢ్రీ, శశిధరానీశౌర్య ॥ సాహసంబుల నెంచ, నల విధేభారతీ ॥ పతికినైన, గంగాధరానీదు ॥ గుణములుగణు తింప, శక్యమేయాబృహ ॥ స్పతికినైన, నిన్ను ర్ణింపనాతరం ॥ బవునె దేవ, దాసదాసుండనంచునః ॥ బ్రోవవలయు, కరుణ గల్గియుకాపాడ ॥ వలెనుగాని, నిజముగానిన్ను గొనియాడ ॥ నెం తవాడ. 77

పట్టినినాపైని ॥ పంతముంచకవేగ, కరుణాబ్ధివై!కోర్కె ॥ దీర్చుమీశ, దీనుండనైనీదు ॥ దరిజేరితినిగనుక, దయమాలి యుండకు ॥ దాసుపైని, భక్తచింతామణి ॥ వంచుగొల్చితిగ నుక, కరుణాకటాక్షంబు ॥ నుంచుమీశ, అఖిలేశుడంచుని ॥ న్నా శ్రయించితిగనుక, నాదరింపుముతంఢ్రి ॥ నార్తునకును, నిన్ను బహునమ్మియుండిన ॥ భక్తులకును, భద్రముగబ్రోతువంచును ॥ భ్రాంతితోడ, భక్తుడై తినిబహుఆశ ॥ గల్గిమదిని, దీనజనుడనుక న్నెత్తి ॥ జూడుమీశ. 78

నిన్ను నమ్మిననాకు ॥ లోపంబులేదంచు, ధైర్యంబుతోను న్న ॥ వాడవినుము, నిరతంబునీసేవ ॥ జేయుచుండియునేను, నిర్భ యంబుగనున్న ॥ వాడవినుము, పతితపావననీదు ॥ పూజ ప్రాప్తం బున, పరమపవిత్రుండ ॥ నైతివినుము, నిత్యాభిషేకంబు ॥ యముతో జేయుచు, సంతోషభరితుండ ॥ నైతివినుము, ఆ ద్యాంతములులేని ॥ నాదిమూర్తి, వైననీపాదపంకేరు ॥ లకును, నిత్యమునుమ్రొక్కి వేడుచు ॥ ధన్యుడైతి, కొరతనా మిగలదునీ ॥ కరుణచేత.

పార్వతీపతిసేవ ప్రాప్తించి యుండంగ, చిత్తమా నీకు మరిచింతయేల, చంద్రశేఖరుసేవ సేయదొరికుండంగ, చిత్తమానీకుమరి చింతయేల, కాశీపురాధీశు నాశ్రయించున్నావు, చిత్తమానీకుమరి చింతయేల, నీలకంఠునిమదిని నమ్మియున్నావింక, చిత్తమానీకుమరి చింతయేల, మోహసాగరమందును మునుగకుండ, ఘోరసంసారమాయలో జిక్కువడక, అంబికారమణునాశ్రయించుంటివేని, జన్మరాహిత్యపదవిని బొందగలవు. 80

పార్వతీనాథుని పాదపద్మంబులు, బట్టితివింకేమి భయముమనస, నిఖిలలోకేశుని నిత్యంబుగొనియాడు చుంటివి నీకేమి భయముమనస, పరమదయానిధి పాదపద్మముపూజ, దొరికెనునీకేమి భయముమనస, రామేశ్వరునిసేవ నిత్యంబు దొరికెను, వసుధలోనీకేమి భయముమనస, మోక్షమార్గంబుదొరికెనింకేమిభయము, శ్రీకాళహస్తునిస్థిరముగా మదిని నిల్పి, నందికేశుననుసరించుంటివేని, భయములేదింకమనస నా మాటవినుము. 81

కైలాసవాసుని కరుణగలిగుండంగ, తక్కువేమున్నది నిక్కముగను, శ్రీసాంబమూర్తిని సేవించుచుండంగ, తక్కువేమున్నది నిక్కముగను, భవరోగవైద్యుని బహునమ్మియుండంగ, తక్కువేమున్నది నిక్కముగను, పార్వతీపతిపాద [illegible]ంబుబట్టుండ, తక్కువేమున్నది నిక్కముగను, దిక్కులేవ[illegible] దయతోబ్రోచె, భక్తవరదుండు రక్షించె బిరుదు [illegible] నిండిబ్రహ్మాండమంతట ప్రబలముగను, గావగానున్న [illegible] తక్కువేమి. 82

కరుణాసాగరయీశ ॥ కైలాసపురవాస, దాసుకోర్కెను వేగ ॥ దీర్చుమీశ, హేపార్వతీరమణ ॥ హేఆర్తరక్షణ, రక్షింపుమింకేల ॥ రాజసంబు, హేదీనమందార ॥ హేదయాంభోనిధే, దయజూడు వేగనీదాసునకును, హేమునివందిత ॥ హేభక్తవత్సల, శరణంటిసరగునబ్రోవుమధిప, బ్రోవనీకన్నదయశాలిదైవమిలను, లేడటంచునుబల్కెదనిజముగాను, నితరదైవంబులను వేడ లేదువినుము, నీవుదప్ప నేనితరంబు ॥ నెరుగతండ్రి.

దాసుండనై కరుణ ॥ కాసించియున్నాను, కనికరించుము దేవ దాసునకును, దయశాలిదైవంబు యనిచాలనమ్మితి, దయ యుంచుదాసునం ॥ దింకమీద, సర్వకాలముమాయ ॥ సంసారమునపిల్వ, శ్రమలనొందించుటే జాణతనమ, మదినిన్నుబహునమ్మి నన్యులసేవింప, సహజమానీకదిసంభ్రమేన, ఆశ్రితుల నాదరించక ॥ యున్ననీకు, న్యాయమదిగాదు కీర్తికి ॥ హానిగలదు, నిన్నునమ్మిన భక్తులన్ ॥ భద్రముగను, బ్రోచుబిరుదాంకితుడ వీవు ॥ భక్తవరద.   84

సర్వేశనీసేవ ॥ జేయమార్కండేయ, మునికి మోక్షంబివ్వ లేదెమున్ను, దారిద్ర్యదహనని ॥ దాసుడౌదశకంఠ, కపరిమితైశ్వర్య ॥ మివ్వలేదె, బాణాసురుని మెచ్చి ॥ బహువరంబులనిచ్చి, కరుణించిరక్షింప ॥ లేదెదేవ, భక్తవత్సలబిరుదు ॥ బట్టినందుకుగాను,భస్మాసురునికోర్కె దీర్ప లేదె, పరమదయా ॥ సముద్రుండవీవు, దేవదేవేంద్రవినుతుండ ॥ వీవుదేవ, దాసడ్డా... ననుదయ ॥ జూడవేల, కాచిరక్షింపవేలనక ॥ కరుణ...

నేత్రత్రయానీదు ॥ మహిమంబులెన్నంగ, న... యాది ॥ శేషుకైన, ముల్లోకములనేలు ॥ మూలకారణ... అఖిలంబులకునాది ॥ మూర్తివీవు, భక్తులభవభయం ॥ బుల...

దో లేటి, పారిజాతుడవీవు ౯ పార్వతీశ, అనాదిరక్షకుం ౯ డాపదో ద్ధారకుం, డప్రవీవు పర్వేశ ౯ సర్వమునకు, నిన్నుగాని యీడతరము యా ౯ గౌరినాధ, దిక్కు నీవంచు నెరనమ్మి ౯ నానుగనుక, దయ తో నీదాసున నుదరి ౯ జేర్పుమింక, సరగునను గాచిరక్షించు ౯ సా ర్వభౌమ. 86

యీరేడు జగములకు ౯ నెందుజూచినగాని, నీమహిమ లే నిం డి ౯ యున్న వీశ, నదులువనంబులు ౯ నానామృగంబులు, అంత యునీమహా ౯ మహిమెమహిలో, కైలాసవాసనీ ౯ కీర్తిలోకము నందు, ప్రఖ్యాతిజెందున్న ౯ దెల్లదిశల, పార్వతీపతినీదు ౯ నామ మంత్రంబిలను, జనులకుజన్మదుః ౯ ఖోపకరము, ఘనతజెందిన దే వుండ ౯ వీనటంచు, పాపసంఛేదనము జేయు ౯ దాతవంచు, దురితము లనెల్లదోలేటి ౯ దొరవటంచు, కోర్కెలనుదీర్చేక ర్తని ౯ కీర్తిగలదు.

జగములకెల్లను ౯ జగదీశుడవునీవు, నిన్నుమించినదైవ ౯ మెందులేడు, ఆదిమధ్యాంతంబు ౯ లేనాదిమూర్తివి, నిఖిలేశుడ వునీవు ౯ నిఖిలములకు, ఆపదోద్ధారకుం ౯ డాదిదేవుండవు, దీనా ర్తకులరక్ష ౯ కుండవీవు, దాసులదయజూచె ౯ దైవరాయుండవు, దయశాలిదాక్షిణ్య ౯ మూర్తివీవు, భక్తుడనునన్ను బ్రోచుభా ౯ రంబునీది, దీనుడనునన్ను దరిజేర్ప ౯ దిక్కునీవు, కరుణతో కాచిర క్షించు ౯ కర్తవీవు, దాసుడనునన్నుదయజూడ ౯ దాతనీవు. 88

భక్తవత్సలుడను ౯ బిరుదునిజమైతేను, భక్తుడనను వేగ ౯ [illegible]వుమీశ, పతితపావనుడను ౯ పేరునిశ్చయమైతే, పత్సనునన్ను [illegible]డ, [illegible]మీశ, దాసవరదుండను ౯ దీక్షసత్యంబైతే, దాసుండనను [illegible]నా [illegible]ప్పుమీశ, కరుణసాగరుడను ౯ కీర్తినిక్కంబైతే, కనికరంబు [illegible] కావుమీశ, దిక్కునీవంచునమ్మునీ ౯ దయనుజూపు, కో

ర్కులీడేర్తునని నమ్ము ఽ కీర్తిజూపు, కాచిరక్షింతువనినమ్ము ఽ కరుణజూపు, భక్తవరదుండనగులాభ ఽ మేమొజూపు. 89

యేదెసచూచిన ఽ నెందుబోయినగాని, నీకన్నదిక్కు నా ఽ కెవరులేరు, నాపాలిదైనమై ఽ దయజూడవలెగాని, నీకన్నదిక్కు నా ఽ కెవరు లేరు, కార్పణ్యమునుగల్గి ఽ కాపాడవలెగాని, నీకన్న దిక్కు నా ఽ కెవరు లేరు, దాసపోషకుడవై ఽ దరి జేర్పవలెగాని, నీకన్నదిక్కు నా ఽ కెవరు లేరు, దాసుడనునాకుదిక్కెవరు ఽ లేరటంచు, తెలిసిదెలిసియునీవూరకుకున్ననింక, నెవరిదూరుదు నెందునఽ బోదునీశ, పరమపాపినిరక్షించు ఽ పార్వతీశ. 90

ఘనను గుణసాంద్రనీ ఽ చరణాశ్రితుండను, కరుణించికన్నెత్తి ఽ జూడుమీశ, నిన్నునమ్మినవాడ ఽ నెనరుంచినామీద, మనవిచెల్లించుము ఽ చలము లేక, రాజరాజేశ్వరఽరాజసంబింకేల, రమ్మనిపిలువునీ ఽ పాదమొత్త, సన్మార్గరక్షణ ఽ దుర్మార్గశిక్షణ, శరణార్థిబ్రోవసం ఽ దేహమేల, తప్పులెన్నియొదెలియక ఽ జేసితంచు, నేరమెంచుచునుండ ఽ న్యాయంబుగాదు, దోషముల నెల్ల దొలగించి ఽ దయదలంచి, దాసుడనునన్నుదరి జేర్పుఽ దాసవరద.

బహుభక్తితోనెంత ఽ బతిమాలినాగాని, భక్తునిబాసం ఽ చనవదేమి, నిరతంబునిన్నమ్మి ఽ నాడంచు నెరిగియు, ణకాసంబైన ఽ గలుగదేమి, నీకన్నదిక్కింక ఽ లేదంచు దెలియు, దాసునిపై దయ ఽ లేదదేమి, పతితపావననీదు ఽ పాదసేవడంచు, దెలిసియుదరి జేర్ప ఽ వింకదేమి, యెప్పుడైనను యెన్నాళ్లకైనగాని, నాదు మొరవినదప్పదుఽ నీకువినుము, వెంటకోర్కెదీర్పంగ ఽ వలయునీకు, నంతపర్యంతమీబాధఽద

యెన్నాళ్లుబ్రతికిన ఽ బ్రతుకులస్థిరములు, జీవకోటులకె జగతిలోన, సంసారమాయలో ఽ బడిబొర్లుటయెగాని, మో

మార్గంబించు ఽ కయును లేదు, దారాసుతామిత్ర ఽ బంధువర్గ భ్రిమ, బలసియుండుటెగాని ఽ బ్రోవరాదు, ఐశ్వర్యమునుజూచి ఽ అతిశయించుటగాని, లేశమాత్రంబైన ఽ లేచిరాదు, యిట్టిమా యాంధకారబం ఽ ధంబునందు, మెలగుచుండెడి దాసుల ఽ దయ దలంచె, దైవరాయుండవీవయా ఽ దాసులకును, దాసవత్సలదరి జేర్ప ఽ దయదలంచు. 93

గౌరీశనిన్నమ్మి ఽ ధన్యుండనైతినే, దయమాలియుండిన ఽ నుండుమింక, నీనామస్మరణచే ఽ పాపంబు లెడబాసె, కఠినా త్ముడైయున్న ఽ నుండుమింక, నీపాదపూజచే ఽ పుణ్యాత్ముడై తిని, పోషింపకుండిన ఽ నుండుమింక, నిరతంబునినుగొల్చి ఽ నిర్మ లాత్ముడనైతి, నెవరు లేకుండిన ఽ నుండుమింక, నిన్నుబహునమ్మి యుండిన ఽ భక్తులకును, నాశమనునది లేదంచు ఽ తేటగాను, నార్యులాడంగవింటినే ఽ వివరముగను, నిన్నునెరనమ్ముఫలముని ష్ఫలముగాదు. 94

నీనామమే మూల ఽ ధారంబుజేసియు, మునులందరును [illegible]క్ష ఽ మొందలేదె, నీకన్నదిక్కింక ఽ లేదంచునెరనమ్మి, మా [illegible]ండేయులు మోక్ష ఽ మొందలేదె, దారిద్ర్యదహన నీ ఽ దయ [illegible] దశకంఠు, డైశ్వర్యసంపద ఽ లొందలేదె, భక్తవత్సలనీదు ఽ [illegible]క్తుడు బాణాసు, డతిధన్యుడై దరి ఽ జేరలేదె, నిఖిలములకెల్ల [illegible]ర్తవు నీవుగావె, కాచికాపాడుకరుణాబ్ధి ఽ నీవుగావె, దాసపరి [illegible]కుండవు ఽ నీవుగావె, ఆర్తజనరక్షకుండవు ఽ నీవుగావె. 95

మరణకాలమునందు ఽ మరువకదాసుని, దరిజేర్పదయ [illegible]ల్లి ఽ వలెనుసుమ్మి, జీవమీదేహంబు ఽ వదలిపొయ్యెడివేళ ఽ [illegible]క్షమంత్రమి ఽ వ్వలెనుసుమ్మి, రోగపీడితముచే ఽ కాయమా

యాసంబు, బొందుచుండగ బ్రోవ ॥ వలయునుమిమ్ము, యమదూత లొచ్చినట్టియాడ్చుచుండెడి వేళ, విడువక రక్షింప ॥ వలెనునుమ్మి, అఖిలలోకేశుడవు నీవు ॥ ఆదిపురుష, నీకసాధ్యంబు లేమియు ॥ లోకమందు, కాచికాపాడవలెనుమీ ॥ కరుణతోడ, దాసదాసుండనేనుమీ ॥ దైవరాయ. ‹6

మున్నెన్నొజన్మంబు ॥ లెత్తినిన్నెరుగక, మళ్లియీజన్మంబు ॥ నెత్తవలసె ఆదిమూర్తివటంచు ॥ నాదిలోనెరుగక, యీమాయలోబడి ॥ బొర్లవలసె, పతితపావనుడని ॥ తొలుతనిన్నెరుగక, మాయసంసారంబు ॥ నీదవలసె, మొదటినీపాదంబు ॥ పూజఫలమెరుగక, పాపినై మళ్లి పు ॥ ట్టంగవలసె, భక్తవత్సల బిరుదాంకితుండవంచు, దాసదానుల రక్షించు ॥ దాతవంచు, కరుణకార్పణ్యములుగల ॥ కర్తవంచు, జన్మరాహిత్యుడంచు నిన్ ॥ దెలియనైతి. 9

పాపినైతేనేమి ॥ పాదాబ్జసేవలు, సేయించుకొనచెంత ॥ జేర్పరాద, యేదిక్కు లేకనే ॥ నీదరిజేరితి, దయయుంచిదాన ॥ బ్రోవరాద, శరణాగతత్రాణ ॥ బిరుదాంకితుడవంచు, శర సరగున ॥ బ్రోవరాద, పతితపావనుడంచు ॥ నీపాలబడితిని, రుంచినను వేగ ॥ బ్రోవరాద, ఆపదోద్ధారకుండని ॥ బిరుదుగ దాసవత్సలుడంచునీ ॥ దీక్షగాద, భక్తులనుబ్రోచు భారంబు నీదెగాద, కరుణతో కోర్కెలింకైన ॥ దీర్పరాద.

సప్తసముద్రంబు ॥ లేకంబుగాజేసి, అందుండెజ శ్యాయిజేసి, కోరినకోర్కెల ॥ కరుణతోనిచ్చెదు, కల్ప బునుకలము జేసి, భూమండలంబంత ॥ పత్రంబు చేబూని, స్వ ముగాశారదా ॥ దేవినిన్ను, పురుషాంతిరంబులు ॥ వర్ణించి

వ॥ శ్రీమహానేయబ్రహ్మ సనాతనుండైన, వేదవేదాంతవాచామగోచరుండవైన, వెలుగుచుండెడు బ్రహ్మమూర్తివైన, నీమహిమను తెలియగ నెవరితరము, దాసదాసుండను నుతియింప నాతరంబె. 99

పార్వతీపతినీదు పాదసేవకుడైన, పేరూరువంశోద్భవుండనేను నీకరుణకాంక్షించు కూరయ్యనామకుండ, మొదటనామొరవిను మునివరేణ్య, లోకత్రయంబుల రక్షణంబును వదలి, మొదటనామొరవిను మునివరేణ్య, కైలాసవాసనీ కార్యంబు లటుపెట్టి, మొదటనామొరవిను మునివరేణ్య, దాసవత్సలుండెమ్మిక తడవువలదు, పన్నగాధిప లెమ్మిక తడవువలదు, దీనరక్షక లెమ్మిక తడవువలదు, లెమ్ము లేలెమ్ము లేచి కైలాసమిమ్ము. 100

శ్రీ పార్వతీ పరమేశ్వర కరుణాకటాక్షంబునంజేయు

శివస్తోత్రామృతము

సంపూర్ణము.



శ్రీకా॥ ప్రెస్సున ముద్రితము, చాకలపేట, చెన్నపురి. 1923.